BHARATH SAMACHAR DIGITAL

29, సెప్టెంబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చరిత రెడ్డి



భారత్ సమాచార్, కర్నూల్ జిల్లా: కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సోమవారం అర్హులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ. ఈ స్మార్ట్ కార్డుల వల్ల ఎంత రేషన్ తీసుకున్నారు? ఏ నెల తీసుకోలేదనే వివరాలు స్పష్టంగా తెలుస్తాయన్నారు. 65 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే ఇచ్చే రేషన్ ఇచ్చే విధంగా సచివాలయం సిబ్బందిని కేటాయించారని తెలిపారు. ఇలాంటి మంచి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్,ఎంపీడీఓ, సచివాలయ ఉద్యోగులు, కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar